

ఎడపల్లి మండలం జాన్కంపేట్‌లో రోడ్డు షోకు తరలివచ్చిన ప్రజలు

# మరోసారి ఆశీర్వదించండి

- కారు గుర్తుకు ఓటువేసి గెలిపించండి
- బోధన్ బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే మహ్మద్ షకీల్

బోధన్, నవంబర్ 26: ప్రజా సంక్షేమం కోసం మరోసారి బీఆర్ఎస్ పార్టీకే ఓటు వేయాలని బోధన్ బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే మహ్మద్ షకీల్ అన్నారు ఆదివారం రాత్రి బోధన్ పట్టణంలోని రాకాసీపేట్, రెంజల్ బేస్, శర్బతీ కెనాల్‌తో పాటు పలు ప్రాంతాల్లో నిర్వహించిన ఎన్నికల ప్రచారసభల్లో ఆయన మాట్లాడారు. స్థానికంగా అందుబాటులో ఉంటూ సేవలు అందించే వ్యక్తులను గుర్తించి ప్రజలు తమ అమూల్యమైన ఓటు వేయాలని ఎమ్మెల్యే మహ్మద్ షకీల్ కోరారు. గతంతో ఏ ప్రభుత్వాలూ ప్రజా సంక్షేమం కోసం, అన్ని వర్గాల సంక్షేమం కోసం పనిచేయలేదని ఆయన అన్నారు. తొమ్మిదిన్నర ఏండ్లలో కుల, మతాలకు అతీతంగా, రైతు సంక్షేమం కోసం పలు అభివృద్ధి కార్యక్రమాలను బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో చేపట్టామన్నారు. సంక్షేమ పథకాలు నిరంతరాయంగా కొనసాగాలంటే, మ్యానిఫెస్టోలో రూపొందించిన మరిన్ని పథకాలు అందాలంటే బీఆర్ఎస్ ప్రభుత్వం మళ్లీ రావాలని అన్నారు. కారుగుర్తుకు ఓటువేసి తనను ఎమ్మెల్యేగా గెలిపించాలని షకీల్ కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బెంజర్ గంగారాం, కౌన్సిలర్ జావీద్, డేగావత్ ధూప్ సింగ్ నాయక్, మున్సిపల్ కో-ఆప్షన్ మెంబర్ అశ్వాఖ్ అహ్మద్, రఫీయుద్దీన్, బోధన్ ఏఎంసీ మాజీ చైర్మన్ ఎండీ ఆబేద్ అహ్మద్, పార్టీ మైనార్టీ సెల్ జిల్లా నాయకుడు ఎంఏ రజాక్, పి.గంగాధర్ గౌడ్, ఇలియాజ్, రఫీయొద్దీన్, ఆయా వార్డుల నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.



బోధన్ పట్టణంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే మహ్మద్ షకీల్

### ఇంటి నిర్మాణానికి రూ.3 లక్షల ఇస్తాం

బీఆర్ఎస్ అధికారంలోకి రాగానే ఇల్లు లేని ప్రతి కుటుంబానికీ గృహలక్ష్మి పథకం కింద ఇంటి నిర్మాణం కోసం రూ.3 లక్షల సాయం అందిస్తామని బోధన్ నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే మహ్మద్ షకీల్ అన్నారు. ఆదివారం ఎడపల్లి మండలంలోని జాన్కంపేట్, నెహ్రూనగర్‌లో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే.. కరెంట్, పింఛన్లు, రైతుబంధు బంద్ అవుతాయని అన్నారు. నెహ్రూనగర్‌లో షకీల్ మాట్లాడుతూ బాబ్రీ మసీదును కూలగొట్టిన పాపం కాంగ్రెస్‌దేనన్నారు. కాంగ్రెస్ నాయకుల మాటలు నమ్మి ముస్లింలు మోసపోవద్దని షకీల్ కోరారు. బీఆర్ఎస్‌ను మరోసారి ఆదరించి కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ప్రచారంలో జడ్పీ వైస్ చైర్మన్ రజితా యాదవ్, ఎడపల్లి ఎంపీపీ కొండెంగల శ్రీనివాస్, వైస్ ఎంపీపీ ఇమ్రాన్‌ఖాన్, బీఆర్ఎస్ నాయకులు ఆకుల శ్రీనివాస్, డి.శ్రీరామ్, లింగారెడ్డి, న్యావనంది సుభాష్, కార్భానా శ్రీనివాస్, జనార్దన్ గౌడ్, అజయ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

### సుదర్శన్‌రెడ్డి ప్రజలకు చేసిందేమీ లేదు

నవీపేట, నవంబర్ 26: బోధన్ నియోజకవర్గం నుంచి పదేండ్లు ఎమ్మెల్యేగా, ఐదేండ్లు మంత్రిగా కొనసాగిన కాంగ్రెస్ అభ్యర్థి సుదర్శన్ రెడ్డి ఈ ప్రాంత ప్రజలకు చేసిందేమీ లేదని బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే మహ్మద్ షకీల్ అమేర్ మండిపడ్డారు. మండల కేంద్రంలో ఎమ్మెల్సీ కవిత నిర్వహించిన రోడ్‌షోలో ఎమ్మెల్యే షకీల్ మాట్లాడారు. అన్ని వర్గాల అభున్నతికి కృషి చేస్తున్న బీఆర్ఎస్‌ను ఆదరించి కారుగుర్తుకు ఓటు వేయాలని కోరారు.

### బీఆర్ఎస్‌లో యువకుల చేరిక

ఆయా గ్రామాలకు చెందిన యువకులు భారత జాగృతి జిల్లా అధ్యక్షుడు వొక్కెర్ల అవంతిరావు ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ కవిత సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. వారికి కవిత గలాబి జెండను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

### రోడ్‌షోకు విశేష స్పందన..

నవీపేట మండల కేంద్రంలో నిర్వహించిన ఎన్నికల ప్రచారం రోడ్‌షోకు ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. మండలంలోని పలు గ్రామాల నుంచి ప్రజలు భారీ సంఖ్యలో తరలివచ్చారు. మండల కేంద్రంలో తాడ్‌గామ గ్రామ స్వాగతం తోరణం వద్ద అంబేద్కర్ విగ్రహానికి మొదట ఎమ్మెల్సీ కవిత, ఎమ్మెల్యే షకీల్ పూలమాల వేసి నివాళులర్పించారు. అక్కడి నుంచి నిర్వహించిన రోడ్‌షో ప్రారంభించారు. బీఆర్ఎస్ శ్రేణులు తెలంగాణ పాటలపై నృత్యం చేస్తూ, పాటలు పాడుతూ ఉత్సవంగా పాల్గొన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ఆర్.రాంకిషన్‌రావు, భారత జాగృతి జిల్లా అధ్యక్షుడు వొక్కెర్ల అవంతిరావు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు వొక్కెర్ల నర్సింగ్‌రావు, ఎంపీపీ సంగెం శ్రీనివాస్, జడ్పీటీసీ నీరడి సవితా బుచ్చన్న, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు బీడీ దాస్, తెడ్డు పోశెట్టి, దొంత ప్రవీణ్‌కుమార్, హరీశ్‌రావు, స్థానిక ఎంపీటీసీ నందిపేట్ మీనా నవీన్‌రాజ్, ప్రభాకర్‌రావు, కే.సాయిబాబాగౌడ్, న్యాలకంటి అబ్బన్న, అల్లం రమేశ్, మగ్గరి హన్మాండ్లు, బత్తూర్ సాయిలు, హరీశ్, గొట్టి రాజు, శ్యామ్, ఆంజనేయులు, క్యామాజీ సంజీవ్‌రావు, గౌరు రాజు, ఆయా గ్రామాలకు చెందిన వేలాది మంది బీఆర్ఎస్ శ్రేణులు, మహిళలు పాల్గొన్నారు.

## నేడు కందకుర్తి త్రివేణి సంగమం వరకు పాదయాత్ర

### పిట్ల కృష్ణ మహరాజ్ ఆధ్వర్యంలో..

రెంజల్, నవంబర్ 26: నిజామాబాద్ మండలం మల్లారం శివారులోని లింగేశ్వర ఆలయం వ్యవస్థాపకుడు బాలయోగి పిట్ల కృష్ణ మహరాజ్ సోమవారం పాదయాత్రగా రెంజల్ మండలంలోని కందకుర్తి గోదావరి వరకు రానున్నారు. గతేడాది కూడా ఈ పాదయాత్రను మల్లారం నుంచి, భక్తబృందంతో కలిసి నిర్వహించారు. కార్తీకమాస దీక్ష విరమణ అనంతరం ఆయన చేపట్టే పాదయాత్ర ఎడపల్లి మండలం మీదుగా రెంజల్ మండలంలోని కందకుర్తి గోదావరి నదీ తీరానికి సాయంత్రానికి చేరుకుంటుంది. ఈ పాదయాత్రలో పిట్ల కృష్ణ మహరాజ్‌తో పాటు ఆయన భక్తబృందం వందల సంఖ్యలోనే పాల్గొనే అవకాశాలున్నాయి. ఈ పాదయాత్రలో భక్తులు అత్యధిక సంఖ్యలో పాల్గొనాలని నిర్వాహకులు కోరారు.



రాజీవ్‌నగర్ తండాలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న డీసీసీబీ డైరెక్టర్ గిర్దవర్ గంగారెడ్డి, బుద్దెరాజేశ్వర్

# జోరుగా బీఆర్ఎస్ నాయకుల ప్రచారం

శక్కర్‌నగర్, నవంబర్ 26: బోధన్ పట్టణంలోని నర్సాపూర్ గ్రామంలో బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే మహ్మద్ షకీల్‌కు మద్దతుగా నాయకులు ప్రచారం నిర్వహించారు. వార్డు కౌన్సిలర్ డేగావత్ ధూప్‌సింగ్ నాయక్ ఆధ్వర్యంలో గ్రామ నాయకులు, కార్యకర్తలతో కలిసి ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ అనంతరం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకే ఓటు వేయాలని ఓటర్లను కోరారు. రాబోయే రోజుల్లో మరిన్ని సంక్షేమ పథకాలు అందాలంటే బీఆర్ఎస్‌ను గెలిపించాలని అన్నారు. ర్యాలీలో ఎస్టీ సెల్ పట్టణ కమిటీ అధ్యక్షుడు జాదవ్ ప్రవీణ్ నాయక్, నాయకులు ఉస్మాన్ ఖాన్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

### కందకుర్తిలో ..

రెంజల్, నవంబర్ 26: మండలంలోని కందకుర్తి ఇందిరమ్మ కాలనీలో బీఆర్ఎస్ అభ్యర్థి షకీల్‌కు మద్దతుగా సర్పంచ్ కలీంబేగ్ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్యే షకీల్ విజయానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. కార్యక్రమంలో నీలా సింగిల్‌విండో చైర్మన్ ఇమ్రాన్‌బేగ్, ఎంపీటీసీ అసద్‌బేగ్, డీసీసీబీ మాజీ డైరెక్టర్ ఫెరోజ్ బేగ్, బీఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు మోసీన్ బేగ్, నాయకులు గౌసుద్దీన్, నాయకులు పాల్గొన్నారు.

### రాష్ట్రంలో మళ్లీ బీఆర్ఎస్‌దే అధికారం

బోధన్ రూరల్,నవంబర్ 26: రాష్ట్రంలో మళ్లీ అధికారం చేపట్టేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని డీసీసీబీ డైరెక్టర్ గిర్దవర్ గంగారెడ్డి, బీఆర్ఎస్ నాయకుడు బుద్దెరాజేశ్వర్ అన్నారు. బోధన్ మండలంలోని ఊట్‌పల్లి, రాజీవ్‌నగర్ తండా తదితర గ్రామాల్లో ఎమ్మెల్యే షకీల్‌కు మద్దతుగా ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు సత్యవతి, నాయకులు విఠల్‌నాయక్, మోతీరాం నాయక్, సురేందర్, రాజేశ్, బలరాంనాయక్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.



నర్సాపూర్‌లో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ పార్టీ నాయకులు



కందకుర్తిలో బీఆర్ఎస్ అభ్యర్థి షకీల్‌కు మద్దతుగా ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు